# ప్రజాశక్తి

బుధవారం 23 నవంబర్ 2022 8 పేజీలు

గుంటూరు

పల్నాడు


తెనాలి మండలం నేలపాడు కోతకొచ్చిన వరిపైరు



# రైతు గుండెల్లో వాయుగండం

**ముసురుతో పెరుగుతున్న తెగుళ్ల బెడద**

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా గుంటూరు, పల్నాడు జిల్లాలో ఏర్పడిన ముసురు ప్రభావంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండ్రోజుల్లో ఈ రెండు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదు కాకున్నా కొన్ని ప్రాంతాల్లో ఒక మోస్తరుగా వర్షం పడింది. ప్రతి ఏటా పంటలు చేతికి వచ్చే సమయంలో నవంబరులో తుపాన్లు వచ్చి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా జల్లులు పడుతున్నాయి. వరి కోతలకు వచ్చింది. పత్తి రెండో విడత తీయడానికి సిద్ధంగా ఉంది. మిర్చి పైరు తొలి విడత పూత, పిందె దశలో ఉంది. వర్షాలు వస్తే తీవ్రంగా నష్టం ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గత అక్టోబరులోనే అధిక వర్షాల వల్ల పల్నాడు, గుంటూరు జిల్లాలో పత్తి పంటకు బాగా నష్టం జరిగింది. ఇప్పటి వరకు నష్టం అంచనాలు కూడా పూర్తిగా రూపొందించలేదు. అధికారులు కూడా వర్షాలు మళ్లీ వస్తాయనే సమాచారంతో గతనెలలో నమోదు చేయాల్సిన గణాంకాలపై వేచిచూసే ధోరణిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ తుపాను రావడం వల్ల రైతులు కంగారు పడుతున్నారు. వర్షాల ప్రభావం తక్కువగా ఉన్నా చలి గాలులు పెరిగాయి. వాయుగుండం ప్రభావంతో ఆకాశం మేఘావృతమై జల్లులు పడుతుండటంతో చేతికి అంది వచ్చిన పంట నీటి పాలు అవుతుందో మోనన్న భయం రైతులను

▸ 2లో

ధర్నాలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

# ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలి

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు
- కలెక్టరేట్ ఎదుట ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి - గుంటూరు

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏడాది కాలంగా రావాల్సిన రూ.1826 కోట్లు బకాయిలను ఈనెల 30వ తేదీలోగా చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లాలో రూ.60 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట మంగళవారం చేపట్టిన ధర్నాకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు హాజరయ్యారు. ధర్నాకు బి.ఆదిలక్ష్మి, పి.ప్రేమ్‌కుమార్, జె.వినయ్‌కుమార్ అధ్యక్షులుగా వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని ముఖ్యమంత్రి ఒకవైపు ప్రకటిస్తుంటే, ఆర్థిక శాఖ మాత్రం ఆర్థిక ఇబ్బందుల వల్ల బకాయిలు

▸ 2లో

ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్, డిఇఒ తదితరులు

# కొత్త మెనూ ప్రకారమే భోజనం

## మున్సిపల్ పాఠశాలలో అసిస్టెంట్ కలెక్టర్, డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని పట్టాభిపురంలో మున్సిపల్ ఉన్నత పాఠశాలను అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడంతోపాటు నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని పక్కాగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్థులందరూ యూనిఫారం, బూట్లు ధరించి పాఠశాలకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. డిఇఒ శైలజ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులందరూ పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతోపాటు అధికారులందరూ భోజనం చేశారు. కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖాధికారి కె.సుధాకర్‌రెడ్డి, ఎంఇఒ ఖుద్దూస్ పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు

## భూయజమాని సంతకం నిబంధన

# తొలగించాల్సిందే

- 2019 కౌలురైతు చట్టం సవరణ లేదా రద్దు చేసే వరకూ పోరాటం
- ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర మహాసభ పిలుపు
- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు ఎన్నిక

వార్త మెయిన్‌లో

## ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించలేకపోతున్నామని చెబుతూ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు, ప్రజలకు మధ్య అగాధాన్ని సృష్టించే ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించటం తగదని, ఆందోళనకు పిలుపునిస్తే బెదిరింపులు, కేసులు పెట్టటం అప్రజాస్వామికమని అన్నారు. ధర్నాను ప్రారంభించిన రాష్ట్ర సహాధ్యక్షులు ఎఎన్‌కుసుమకుమారి మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలు అవలంబిస్తోందన్నారు. వేసవి సెలవులు ముగిసేలోపు బదిలీలు, ప్రమోషన్లు పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం, పాఠశాలలు తెరిచి ఐదు నెలలవుతున్నా ఇంత వరకూ బదిలీలు నిర్వహించలేకపోవటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల ఇప్పుడున్నంత నిర్లక్ష్యం గతంలో ఎన్నడూ లేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ఇవ్వటానికి కూడా ఇబ్బందులు పెడుతోందని ఆగ్రహం వెలిబుచ్చారు. సిపిఎస్‌ను రద్దు చేసి, ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి ప్రసంగించగా ఉపాధ్యాయులు భారీగా హాజరయ్యారు.

## రైతు గుండెల్లో వాయు'గండం'

(మొదటి పేజీ తరువాయి)

వెంటాడుతోంది. మరో 15 రోజుల్లో వరి కోతలు ముమ్మరం కానున్నాయి. తెనాలి, పొన్నూరు ప్రాంతంలో జులైలో సాగు చేసిన రైతులు వరి కోతలకు సిద్ధమయ్యాయి. ఒకరిద్దరు రైతులు కోసి పనలపై ఉంచారు. జల్లులకు స్వల్పంగా నష్టం జరుగుతుందోమోనన్న భయం వెంటాడుతోంది. రెండ్రోజులుగా చిరుజల్లులు పడుతున్నా ప్రస్తుతానికి నష్టమేమీ లేదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇదే వాతావరణం ఎక్కువ రోజులు కొనసాగితే పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు తెగుళ్ల సమస్య పెరగనుంది. ఇప్పటికే వరిలో తెల్లదోమ ప్రభావం ఎక్కువగా ఉంది. పత్తిలో చీడపీడల ప్రభావం పెరిగితే మరింత నష్టం వుంటుందని భావిస్తున్నారు. మిర్చి పైరుకు కూడా తెగుళ్ల ప్రభావం పెరగవచ్చుననే ఆందోళన నెలకొంది.

**తగ్గిన విద్యుత్ వినియోగం**

కొన్ని రోజులుగా చలిగాలులు పెరిగాయి. పగటి సమయంలోనూ ఆకాశం మేఘావృత్తమై ఉంటోంది. దీంతో చలి తీవ్రత వల్ల విద్యుత్ వినియోగం గణనీయంగా తగ్గింది. తాజాగా వాయుగుండం ప్రభావంతో చలిగాలులు వీస్తుండటంతో వృద్ధులు, చిన్నారులు వణికిపోతున్నారు. రాత్రి వేళ ఫ్యాన్ వేసుకున్నా చలి తీవ్రత అధికంగా ఉంటోంది. దీంతో రగ్గులు, మఫర్లు, స్వెట్టర్లు వినియోగం పెరిగింది. చలి తీవ్రత వల్ల రాత్రి వేళ రహదారులపై జన సంచారం బాగా తగ్గింది.

## అటువైపు వెళ్ళాలంటే ఐడి కార్డు ఉండాల్సిందే

ప్రజాశక్తి - తాడేపల్లి

అమరావతి కరకట్టపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసముంటున్నవైపు వెళ్ళాలంటే ఐడికార్డు చూపించాల్సిందేనని స్థానిక చెక్‌పోస్టు పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం అటువైపు పొలం పనులకు వెళుతున్న రైతులను పోలీసులు అడ్డగించారు. ఐడికార్డు చూపాలని ఆదేశించారు. తమ పొలాలు అటువైపు ఉన్నాయని రోజూలేని నిబంధనలు ఈ రోజెందుకని పోలీసులను ప్రశ్నించారు. పై అధికారుల ఆదేశాలమేరకు తాము పనిచేయాల్సి ఉంటుందని గుర్తింపుకార్డు ఉంటేనే వెళ్ళనిస్తామని పోలీసులు చెప్పడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# ఇసుక రీచ్‌లలో సబ్ కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-కొల్లిపర

సబ్‌కలెక్టర్ గీతాంజలికి వివరాలు తెలుపుతున్న అధికారులు

మండలంలోని కొత్త బొమ్మువానిపాలెం ఇసుక రీచ ని తెనాల్ సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆకస్మితంగా తనిఖీ చేశారు ప్రభుత్వం నిర్దేశించిన ధరల కన్నా అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారన్న అభియోగంతో మంగళవారం రెవిన్యూ అధికారులతో కలిసి ఇసుక రిచ్ ని పరిశీలించారు. కొనుగోలుదారులకు ఇస్తున్న బిల్లుపై ధరలు వేయకుండా ఇసుక అమ్ముతున్న విషయాన్ని గుర్తించారు. తప్పనిసరిగా బిల్లులపై ధరవేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు జగనన్న కాలనీల మేరకకు ఇసక తోలే అనుమతులు ఉన్న ఎందుకు తోలడం లేదని అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదంటూ తహశీల్దార్ సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ పి శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్, బాలకృష్ణారెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ వరప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ పనితీరు పరిశీలన

తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మంగళవారం మండలంలోని బొమ్మువానిపాలెం సచివాలయం పరిశీలించారు. సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన రికార్డులను, పాలనాపరమైన రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రజలకు నేరుగా అందించుటకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వార్డు సచివాల వ్యవస్థలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు దాఖలు చేసిన అర్జీలను పరిశీలించడంలో ఎటువంటి నిర్లక్ష్యం కానీ అలసత్వం కానీ ప్రదర్శించకుండా నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు

## అపరాలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ

శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రైతులు

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

మండలంలోని దొప్పలపూడి గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో అపరాలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల పై మంగళవారం రైతు భరోసా కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్. తిరుమలదేవి మాట్లాడుతూ ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు, అమ్ముకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. రబీ కాలంలో వేయబోయే వరి, జొన్న, మొక్కజొన్న,విత్తనాలు కూడా రైతు భరోసా కేంద్రం నుండి పూర్తి ఖరీదు పై రైతులకు అందుబాటులో ఉంచుతామని అని అన్నారు. మండల వ్యవసాయ అధికారి డేగల వెంకట్రామయ్య అపరాలలో విత్తనాల మోతాదు రకాల ఎంపికా, ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేశారు. అలాగే దొప్పలపూడి గ్రామంలో ఖరీఫ్ 2022లో పంట నమోదు తీసుకొన్న రైతులకు నమోదు ధ్రువీకరణ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొప్పలపూడి విఎఎ, షరీఫా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి

మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్.కోటేశ్వరావు 21వ వర్ధంతి సందర్భంగా తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సభకు మాజీ ఎంపిటిసి నూతక్కి ఏడుకొండలు అధ్యక్షత వహించి మాట్లాడారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా మంగళగిరి నియోజకవర్గంలో ఎంఎస్ఎస్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండి.ఇబ్రహీం, వి.విలియం, కె.అనీల్‌చౌదరి, ఎం.నాగయ్య, డి.శ్రీనివాసరావు, ఆర్.సురేష్, పి.కమలనాథుడు, రమాదేవి, కాశింబి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఏఎన్‌యు

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీసి రాజశేఖర్,తదితరులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థుల సంఘ కార్యాలయాన్ని డాక్టర్ వైఎస్ఆర్ ఏఎన్‌యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలోమంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ విసీ పి. రాజశేఖర్ పారంభ ఉపన్యాసంలో ప్రపంచం నలుమూలల అన్ని ఖండాలలోనూ, ఖండాంతరాలలోనూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు ఉన్నారని వారి సేవలను సహాయ సహకారాలను తీసుకొని మన విశ్వవిద్యాలయం మరింత ముందుకు పోవాలని ఆయన సూచించారు. పూర్వ విద్యార్థుల నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను తగురీతిలో విద్యార్థులకు అందజేయాలని కోరారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి కరుణ, ప్రొఫెసర్ స్వరూపారాణి ప్రొఫెసర్ ప్రమీల రాణి, ప్రొఫెసర్ గంగాధర్ రావు, ప్రొఫెసర్ సిద్దయ్యలు, ఐక్యు ఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సరస్వతీ రాజు,అయ్యర్ సిడిఈ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరాజు, సిడిసి డిన్ ప్రొఫెసర్ మధుబాబు ,వివిధ విభాగదిపతులు, కోఆర్డినేటర్లు కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ శ్రీ నర్సారెడ్డి, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీ రెడ్డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలోత్సవంకు విశేష స్పందన

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుక తలపెట్టిన బాలోత్సవం (పిల్లల పండగ) కు విశేష స్పందన లభిస్తుందని మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని వివిధ గ్రామాలలో పాఠశాలలను సందర్శించి, డిసెంబర్ 13 ,14 తేదీలలో కేఎల్ యూనివర్సిటీలో జరుగు, బాలోత్సవం బ్రోచర్స్‌ను పాఠశాలల ఉపాధ్యాయులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ కల్చర్‌కు అలవాటు పడిన పిల్లలలో దాగి ఉన్న వివిధ రకాల సృజనాత్మకత పెంపొందించేందుకు ఈ బాలోత్సవం ఓ వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారని, విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి బారోత్సవం సభ్యులు అమ్మిశెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ.**

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం (పిల్లల పండుగ) పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం అధ్యక్షులు వి.వి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కే శ్రీపతి రాయ్, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 13, 14 తేదీలలో జరిగే బాలోత్సవం కార్యక్రమం జయప్రదం చేసేందుకు విశేషంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం నిర్వాహకులు తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతికి నివాళి

కొణిజేటి రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తెనాలి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి సభను స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు అధ్యక్షతన జరిగిన సభలో తొలుత రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన రోశయ్య, ఎంత ఎదిగినా ఒదిగే ఉండేవారని కొనియాడారు. ఈ ప్రాంత వాసిగా రోశయ్య అత్యున్నత మైన స్థానానికి ఎదగటం తెనాలి ప్రాంతానికే గర్వకారణమన్నారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో పి.నాగసూర్యశశిధరరావు, వై.శివరామకృష్ణ, కె,బుల్లియ్య, ఎస్.రామకృష్ణ, పి.శివకుమార్, శివన్నారాయణ, ఆర్.యలమంద పాల్గొన్నారు.

## వీధి కుక్కల సంతాన నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి మంగళగిరి

వీధి కుక్కల బెడద ఎక్కువైందని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ధృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో మంగళవారం వెటర్నరీ డాక్టర్ చేత వీధి కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రారంబించారు. కార్పొరేషన్ మొత్తం స్పెషల్ డ్రైవ్ జరుగుతుందని అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అధికారులు తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

## వెంకట్రావు మృతికి ఎమ్మెల్యే ఆర్కే సంతాపం

ప్రజాశక్తి- దుగ్గిరాల

మండలంలోని నల్ల మేకలవారి పాలెం గ్రామానికి చెందిన దానబోయిన వెంకట్రావు (68) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన ఎంపిపి దానబోయిన సంతోష రూపవాణికి చిన్న మావయ్య. ఆయన మృతికి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి- దుగ్గిరాల

దుగ్గిరాల మండలం పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ఎన్నికలను మంగళవారం మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా కంఠంరాజు కొండూరు గ్రామ కార్యదర్శి ఊకోటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా చిలువూరు గ్రామ కార్యదర్శి కె. లక్ష్మి , చింతలపూడి గ్రామ కార్యదర్శిగా టి. మణికంఠ, ఉప కార్యదర్శిగా చుక్కపల్లి వారి పాలెం గ్రామ కార్యదర్శి వి స్రవంతి, కోశాధికారిగా రేవేంద్రపాడు గ్రామ కార్యదర్శి ఎం.శరత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమావేశంలో

మాట్లాడుతున్న వీరయ్య, పాల్గొన్న కార్యదర్శులు

జడ్పిటిసి మేకతోటి అరుణ, ఎంపిడిఓ కుసుమ శ్రీదేవి, డిఎల్ పిఓ శ్రీనివాస నాయక్, ఈఓ పిఆర్‌డి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ డి. వీరయ్య , కంఠంరాజు కొండూరు గ్రామ సర్పంచ్ ఉన్నం ఝాన్సీ ,నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ఆరోగ్య కార్యకర్తపై స్పందనలో ఫిర్యాదు

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని కొర్రపాడు గ్రామానికి చెందిన ఆరోగ్య కార్యకర్తపై అదే గ్రామానికి చెందిన ఒకరు జిల్లా కలెక్టర్ స్పందనలో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు పై విచారణ చేపట్టినట్లు విలేకరులకు డిఎంహెచ్ తెలిపారు. పూర్తిస్థాయి విచారణ జరిపి కలెక్టరేటుకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి డాక్టర్లు పాపారావు, అనురూరూప్ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను సహించం

ప్రజాశక్తి -తెనాలి రూరల్

కౌన్సిలింగ్ ఇస్తున పోలీసులు

గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలిగించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండల పరిధిలోని కొత్తపాలెం, బుర్రిపాలెం గ్రామాలలో పేకాడతున్న సమాచారంతో, ఎస్ఐ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసారు. పేకాట స్థావరాలను పరిశీలించారు. గ్రామాలలో బహిరంగంగా మద్యం సేవించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైతే గ్రామస్తులు నిర్భయంగా సమాచారం ఇవ్వవచ్చునన్నారు.

## ఎలుకల మందు తిన్న యువకుడు మృతి

ప్రజాశక్తి-రొంపిచర్ల

మనస్థాపంతో ఎలుకల మందు తిని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సిరిగిరి గోపిరెడ్డి (28)కి 4ఏళ్ల క్రితం వివాహం కాగా మనస్పర్థలు కారణంగా, భార్యతో రెండేళ్ల క్రితం విడాకులు తీసుకున్నారు. తరువాత మరల వివాహం కాలేదని మనస్తాపంతో ఈ నెల 17 వ తేదిన ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు నరసరావుపేట పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుండి చికిత్స పొందుతున్న గోపిరెడ్డి మంగళవారం మృతి చెందాడు. మృతుని తండ్రి వెంకటేశ్వర్లురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించారు.



## సీడ్ యాక్సెస్ రోడ్డుపై కొండ చిలువ

**ప్రజాశక్తి - తుళ్లూరు:**రాజధాని ప్రాంతం వెంకటపాలెం దగ్గర సీడ్ యాక్సెస్ రోడ్డు పై మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో కొండచిలువ సంచరించడం కలకలం రేపింది.ం రాజధాని గ్రామాలనుంచి ప్రజలు సీడ్ యాక్సెస్ రోడ్డు పై పెద్ద సంఖ్యలో వాహనాలలో ప్రయాణాలు సాగిస్తుంటారు.చీకట్లో వాహనాల లైట్ల వెలుతురులో సమారు 6 అడుగులు పొడవు కొండ చిలువ నెమ్మదిగా రోడ్డు పై కదులుతూ కనపడటంతో వాహనంలో వస్తున్న రాయపూడి గ్రామానికి చెందిన టిడిపి మహిళా విభాగం అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష, మరికొందరు ప్రయాణికులు ఒక్క సారిగా భయాందోళనకు గురైయ్యారు.కొద్దిసేపు అనంతరం కొండ చిలువ అక్కడనుంచి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్ళిపోయింది. సీడ్ యాక్సెస్ రోడ్డు పై విద్యుత్ లైట్లు ఏర్పాటు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- కొల్లిపర

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని తెనాలి ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అత్తోట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినాతో కలిసి పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా కుటుంబాలు ఎంత లబ్ధి పొందింది తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, ఎమ్మెల్యే శివకుమార్‌తో కలిసి గ్రామంలో

గ్రామ సచివాలాయాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా

గ్రామ సచివాలయ భవనాన్ని, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఎంపిపి బి.పద్మావతి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు బి. పోతురాజు, గ్రామ సర్పంచ్ నాగ మున్నేశ్వరరావు, తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ పి. శ్రీనివాసులు,సిబ్బంది పాల్గొన్నారు

**ఫిరంగిపురం :** అబివృద్ధి, సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని తాడికొండ ఎమ్మెల్యే,వైసిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఫిరంగిపురం మండలం అమీనాబాద్ సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటింటికీ వెళ్లి మూడేళ్ల పాలన ఎలా ఉంది? అధికారులు మీ సమస్యల పట్ల స్పందిస్తున్నారా? అని ప్రజలతో ఆరా తీశారు. పలువురు సమస్యలు వివరించగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైసిపికార్యకర్తలు పాల్గొన్నారు.

### మిర్చి నిల్వలు

బ్యాగులు

| | | |
|---|---|---|
| మిర్చి దిగుమతి | : | 34,069 |
| మిర్చి ఎగుమతి | : | 32,722 |
| మిర్చి నిల్వ | : | 11,655 |

### మిర్చి ధరలు

రూపాయలలో

| | |
|---|---|
| 334 | 10000-27500 |
| నెం-5 | 15000- 24000 |
| 273 | 22100 - 25000 |
| 341 | 13000 - 27200 |
| 4884 | 11500 - 18500 |
| నాన్ ఎసి | |
| తేజ | 10000- 24500 |
| బడిగి | 15000- 27000 |
| దేవనూర్ డీలక్స్ | 13500- 26500 |
| తాలుకాయలు | 6000-14000 |
| ఎసి | |
| 334 | 13000- 28000 |
| 341 | 23000- 27000 |
| తేజ | 10000- 24000 |
| బడిగి | 24000- 26000 |
| దేవనూర్ డీలక్స్ | 20500- 21500 |
| తాలుకాయలు | 7,000 - 12,500 |

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మేడికొండూరు

చిలకలూరిపేట బైబిల్ టెక్నాలజీ ఆఫ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.పత్మస్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని డోకిపర్రు శాంతిపాలెంలో మంగళవారం వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ డైరెక్టర్ జయశాలి పిడి సుందరరావు జన్మదిన వేడుక పురస్కరించుకొని, ఏఐటిసి, క్రీస్తు సంఘం సంయుక్తంగా

దుప్పట్లు పంపిణీ చేస్తున్న కె.పత్మస్‌కుమార్

నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పద్మాస్ కుమార్ మాట్లాడారు. అనంతరం ఆయన చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబిటి వైస్ ప్రిన్సిపల్ బి.రంగారావు, చిలకలూరిపేట మండలం ఏఐటిసి ప్రెసిడెంట్ పి.సురేష్, కార్యవర్గ సభ్యులు టి.రాణి, డేవిడ్ రాజు, కె అశోక్, బి ఇశ్రాయేలు పాల్గొన్నారు.


పుర పరిపాలనా శాఖ

**పిడుగురాళ్ళ పురపాలక సంఘం**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

సుమారు రూ.31.67లక్షల విలువ గల 8.నెం.ల పనులకు టెండరు ఐ.డి.నెంబర్లు 567284, 567286, 567288, 567290, 567291, 567293, 567492, 567504 తేది.22-11-2022న "గడప గడపకు మన ప్రభుత్వం" మరియు "మునిసిపల్ జనరల్ ఫండ్స్" క్రింద టెండర్లు ఆహ్వానించడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నందు చూడగలరు. టెండరు దాఖలు చేయుటకు చివరి తేది.29-11-2022.

సం/- కమీషనరు
పిడుగురాళ్ళ పురపాలక సంఘం

**GURAZALA NAGAR PANCHAYAT**

**E - Procurement Notice**

**Tender Notice No. 2022-23/JA, Dt.22-11-2022**

| | | |
|---|---|---|
| 1 | General Funds & GGMP Grant No. of Works/Value | 03 No / Rs. 17.16 lakhs |
| 2 | Bid Document Download Starting Date & Time | 22-11-2022 at 02:00 P.M |
| 3 | Bid Document Download End Date & Time | 06-11-2022 at 03:00 P.M |
| 4 | Bid Submission Closing Date & Time | 06-11-2022 at 04:00 P.M |
| 5 | Commercial Bid Opening Date & Time | 06-11-2022 at 04:01 P.M |

**E-Tender Website : http//tender.apeprocurement.gov.in/**

**E-Mail ID** for clarifications / Communication npgurazala@gmail.com

**Sd/-A.M.Srinivasa Rao,Commissioner,**
**Gurazala Nagar Panchayat : GURAZALA**

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS::GUNTUR**
**(Application for reference of a Dispute to Arbitration)**
**DISPUTE.No.15/2022**

Between:
M/s Chalapathi Chit Fund (P) Ltd., Guntur
Rep by its Manager/Foreman ...Disputant
Vs
Mr.Sk.Jilani Ahamed and 5 Others
...Opponents

**To,**
**Opp-3** Mr.Shaik Imtyaz Ahamad
S/o.Allabaksh, Muslim, A/a.50Years,
R/o.Sudhaguntala Street, Piduguralla
(Post & Md.) Guntur Dt.

Please take notice that the above Dispute is Filed against Opponent No.3 of you and 5 others for Recovery of Claim Amount and the same is posted on 13-12-2022 for the Appearance of you Before the Hon'ble Deputy Registrar of chits, Guntur at 2-00pm. If you fail on that day the matter will be heard and decided ex-party basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)

**M/s.Chalapathi Chit Fund (P) Ltd., Guntur**
**Rep by its Branch Manager.**

**IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE:: GUNTUR**
**I.A.No:42/2022, I.A.No:43/2022 & I.A.No:44/2022 in I.A.No:161/2019 in O.S No: 252/2015**

Between:
Guntupalli Prameela Devi
....Petitioner/Plaintiff
And
Peddi Samba Siva Rao( Died)& Others
...Respondents/Defendants

To.
**R-8/D-8:**Smt.Peddi Padmavathi,
W/o.LateVenkateswara Rao,
**R-9/D-9:** Peddi Dhana Lakshmi,
D/o.Late Venkateswara Rao,
**R-10/D-10:** Katta Vijaya Lakshmi,
W/o.Vijaya Kumar,
D/o.Late Venkateswara Rao,
All are R/o.Door No :4-14, Uppalapadu Village, Pedakakani Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలోని I.A.No:42/2022ను Set aside the abatement కొరకు, I.A.No: 43/2022 ను Condone the delay of 254 days మరియు I.A.No:44/2022ను 8 to 10 వారలను పార్టీలుగా చేర్చమని దాఖలుచేసిన పిటీషనులలో 8నుండి 10 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు నుండి అనేక సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టువారు ది: 30-11-2022 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారాగానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీపరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 30-11-2022

**గుంటుపల్లి సాయివరప్రసాద్,**
**పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,**
**గుంటూరు, సెల్:9441657532.**

## ఉత్సాహంగా సైన్స్ ఎగ్జిబిషన్

**ప్రజాశక్తి - విజయపురిసౌత్**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్స్, హెల్త్ అండ్ క్లీనెస్, సాఫ్ట్వేర్ అండ్ యాప్స్, ఎన్విరాన్మెంటల్ అండ్ క్లైమెట్ ఛేంజెస్, మ్యాథమెటికల్ మోడలింగ్ అంశాలపై విద్యార్థులు చేసిన డిజైన్‌లు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎగ్జిబిషన్ నుంచి ప్రతి విభాగంలో అంశానికి ఒక్కో ప్రాజెక్టు చొప్పున మొత్తం 5 ప్రాజెక్టులను ఎంపిక చేసి మండల స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. మండల స్థాయి ఎగ్జిబిషన్‌ను వచ్చే నెల 12,13 తేదీల్లో నిర్వహించనున్నారని, మండల స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టులను అంశానికి ఒకటి చొప్పున ఎంపిక చేసి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ వచ్చే ఏడాది జనవరి 27, 28 తేదీల్లో నిర్వహిస్తారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఆవిష్కరణత్మాక ఆలోచనలను వెలికి తీయడానికి సైన్స్‌ఫేర్ ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం యు.లక్ష్మి పర్యవేక్షించగా ఉపాధ్యాయులు ఆనందబాబు, విజయ్, మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ మీటరును బయటకు మార్చుకోండి

**ఒకటికి మించి ఉంటే అప్పగించండి : విద్యుత్ శాఖ**

**ప్రజాశక్తి - నరసరావుపేట :** విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, విద్యుత్‌ను అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విజిలెన్స్ తనిఖీలు నిర్వహిస్తున్నామని నరసరావుపేట డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ యంపరాల ఏడుకొండలు మంగళవారం తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు గుర్తిస్తే జరిమానాతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. విద్యుత్ మీటర్‌కు వచ్చే సర్వీస్ వైర్ బయటకు కనిపించే విధంగా ఉండాలని, విద్యుత్ మీటర్ ఇంటిలో ఉంటే దాన్ని విద్యుత్ శాఖ సహకారంతో బయటకు మార్చుకోవాలని సూచించారు. ఒక వంట గది ఉన్న ఇంటికి ఒక మీటర్ ఒక షాపునకు ఒక మీటర్ మాత్రమే ఉండాలని, ఒకవేళ రెండు అంత కంటే ఎక్కువ మీటర్లుంటే విద్యుత్ శాఖకు వాటిని అప్పగించాలని కోరారు. ఇటీవల తనిఖీలు చేసి 9 ఇళ్లకు రూ.7.50 లక్షలు జరిమానా విధించామని తెలిపారు.

## ఇబ్బందికరంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించండి

**ప్రజాశక్తి - అమరావతి :** మండల కేంద్రమైన అమరావతిని సందర్శించడాని నిత్యం వేల మంది వస్తుంటారని, ఈ నేపథ్యంలో రోడ్డుకిరువైపులా ఇబ్బందికరంగా ఉన్న ప్లాస్టిక్ ఫ్లెక్సీలను తీసేయాలని సిపిఎం మండల కార్యదర్శి సూరిబాబు కోరారు. ఫ్లెక్సీలను రోజుల తరబడి అంతే ఉంచడం వల్ల కొన్ని గాలికి ఊడి వాహదార్లపై పడి ప్రమాదాలకు ఆస్కారం ఉందని చెప్పారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్న వారు నిర్ధిష్ట కాలం తర్వాత వాటిని తొలగించేలా చూడాలని కోరారు.

# నేటి నుంచి పల్నాటి వీరారాధన ఉత్సవాలు

**ప్రజాశక్తి - కారెంపూడి**

నాగులేరు (గంగాదారి మడుగు)

చరిత్రలో ఎన్నో యుద్ధాలు జరిగాయి.. ఎందరో రాజులు గతించారు. ఎన్నో రాజ్యాలు కాలగర్భంలో కలిసిపోయాయి.. కానీ కారెంపూడిలో 12వ శతాబ్ధంలో జరిగిన పల్నాటి యుద్ధం మాత్రం నేటికీ పల్నాటి ప్రజల హృదయాంతరాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. పల్నాటి చరిత్ర ఒ విశిష్ట స్థానాన్ని సంతరించుకుంది. ఆనాటి యుద్ధంలో అసువులు బాసిన వీర నాయకుల గుండెచప్పుడు ఇప్పటికీ వినబడుతూనే ఉన్నాయి. ఇక్కడ జరిగే వీరారాధన ఉత్సవాల్లో కత్తులు నర్తిస్తాయి. 900 ఏళ్లకు పూర్వం నాయకురాలు నాగమ్మకు బ్రహ్మనాయుడు వర్గాలకు మధ్య జరిగిన బీకర పోరాటం గుర్తులు నేటికీ చెరిగిపోలేదు. నాటి రాజులు వాడిన కత్తులు వారి గుర్తుగా నాటిన వీర నాయకుల శిలాలు కారెంపూడిలోనే వీర్ల దేవాలయంలో పలనాటి చరిత్రకు సజీవ సాక్షులుగా దర్శనమిస్తుంటాయి. ఆనాటి యుద్ధ విశేషాలను పల్నాటి వీరారాధన ఉత్సవాల పేరుతో ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు తెలుగు రాష్ట్రాలలోని 11 జిల్లాల నుండి వీరాచారవంతులు, కన్నమనీయుడులు, పెన్న పెద్దలు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు. బుధవారం నుండి పల్నాటి వీరారాధన ఉత్సవాలు నిర్వహించడానికి పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ, పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్ ఏర్పాట్లను చేశారు.

**23వ తేదీన రాచగావు :** పోతురాజుకు మేకపోతు నైవేద్యం సమర్పించడంతో ఉత్సవాల్లో మొదటి రోజైన రాచగావు ప్రారంభమవుతుంది. మేకపోతు మెడకు గావు పెట్టడంతో రాచ కవు ప్రారంభం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వీరాచారవంతులు తమ ఆయుధాలు (కొణతములు) నాగులేరు (గంగాదారి మడుగు) స్నానమాచరిస్తారు. ఈ కథ గానాన్ని వీర్ల దేవాలయంలో ఆలపిస్తారు.

**24వ తేదీన రాయబారం :** అరణ్యవాసనంతరం తమ మాచర్ల రాజ్యాన్ని తమకు అప్పగించాలని బ్రహ్మన్న మలిదేవదులు నాగమ్మ నలగామరజుల వద్దకు అలరాజును రాయబారిగా పంపడమే రాయబారం.

**25వ తేదీన మంద పోరు :** బ్రహ్మన్న మళ్లీ దేవాదుల అరణ్యావాసం చేస్తున్న సమయంలో వారి గోసంపదను నాగమ్మ వర్గీయులు తరలించకపోవడమే మంద పోరు. ఈ పోరులో కన్నమ్మ దాసు విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించి గో సంపదను రక్షిస్తారు. నాగమ్మ వర్గీయులను హతమారుస్తారు. కులమతాలకు అతీతంగా మందపోరు రోజే చాపకూడు (సహపంక్తి భోజనం) నిర్వహిస్తారు.

**26వ తేదీన కోడిపోరు :** పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో ముఖ్య ఘట్టం కోడి పోరు. పాడిపంటలతో తులతూగుతున్న బ్రహ్మనాయుని మాచర్ల రాజ్యాన్ని కైవసం చేసుకునేందుకు నాగమ్మ జరిపిన కుట్రే కోడిపోరు. ఈ పందెంలో మాయ చేసి గెలిచిన నాగమ్మ బ్రహ్మన్న వర్గాన్ని మండాది అడవులకు పంపిస్తుంది. పాలువాయి గేటు దగ్గర కోడేరు గుట్టల్లో ఈ పందెం జరుగుతుంది.

**27వ తేదీన కల్లిపాడు :** కల్లిపాడు ఉదయాన్నే పూజారులు లంకను ప్రాణం లేని ఒక వ్యక్తిగా ఒక విద్యావంతునిగా తయారు చేసి ఒకచోట పడుకోబెట్టాగా పీఠాధిపతి వచ్చి లంకన్నకు ప్రాణ ప్రతిష్ట చేస్తారు. సాయంత్రం దైవాలు అలంకరణ చేసి గంగాదారి మడుగులో స్నానమాచరించి శంకు తీర్థ మండపంలో పీఠాధిపతి వద్దకు వచ్చి తీర్థం తీసుకొని కల్లిత్వరణం ద్వారా యుద్ధ భూమికి వెళ్లి పోతురాజు గుట్టపై ఉన్న కల్లి తంగేడ మండలపై పల్నాటి వీరారాధన ఉత్సవాలు ముగిస్తాయి. ఈ ఉత్సవాలలో ఎగ్జిబిషన్లు, స్టాల్స్‌తో వైభవంగా ఐదు రోజుల పల్నాటి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ తెలిపారు.

# పెండింగ్‌లో రూ.7 కోట్ల క్లెయిములు

**సత్వరమే పరిష్కరించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి : భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం**

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

సమావేశం అనంతరం మాట్లాడుతున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాద్‌రావు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం ఇతర శాఖలకు మళ్లించి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. ప్రభుత్వం ఆ నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ బోర్డు పథకాలను వర్తింపచేయాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో రూ.7 కోట్ల క్లైములు పెండింగ్లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు కట్టుకునే ఇళ్లకు అవసరమైన ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఇసుక సరఫరాను సరళతరం చేస్తే అందరూ నిర్మాణాలు చేపడతారని అప్పుడే కార్మికులందరికీ పనులు దొరుకుతాయని వివరించారు. సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఆర్.పురుషోత్తం, నాయకులు మొగల్ ఆదంషఫి, పి.హనుమంతరావు, పి.శ్రీనివాసరావు, పి.వాసు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పత్తి కొనుగోళ్లు

**ప్రజాశక్తి - యడ్లపాడు**

ధరలు ఆశాజనకంగా ఉండడంతో మండలంలో పత్తి కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పత్తి కొనుగోలు కోసం ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని నియోజకవర్గం మొత్తం మీద చిలకలూరిపేటలోనే ఏర్పాటు చేసింది. మద్దతు ధర రూ.6,300గా ప్రకటించారు. అయితే అన్ని గ్రామాల్లోనూ వ్యాపారులు పత్తి కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత ఆధారంగా కొన్నిచోట్ల క్వింటాళ్ రూ.9 వేలకూ కొనుగోలు చేస్తున్నా సగటు ధర రూ.8,200-8,400గా ఉంది. దీంతో ఎక్కువ మంది రైతులు పంటను నిల్వ చేసుకోకుండా అమ్ముకోడానికే ఆసక్తి చూపుతున్నారు. దీంతో మండల కేంద్రమైన యడ్లపాడుతోపాటు లింగారావుపాలెం, ఉన్నవ తదితర గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులు ఎక్కువగా పత్తి కొనుగోలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ధరలు రోజురోజుకూ మారుతుండడంతో వ్యాపారులు పంట కొన్న వెంటనే రైతులకు నగదు ఇస్తున్నట్లు తెలిసింది. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 10 వేలకు పైగా ఎకరాల్లో పత్తి సాగైంది. కొద్దికాలం కిందట ముసురు కారణంగా దిగుబడి తగ్గినా 4-8 క్వింటాళ్ల వరకూ ఉంటుందని రైతులు చెబుతున్నారు.

## కౌలురైతు ఆత్మహత్యపై అధికారులు విచారణ

**ప్రజాశక్తి - ముప్పాళ్ల**

మండలంలోని దమ్మాలపాడులో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు బత్తుల శివారెడ్డి భౌతికకాయాన్ని తహశీల్దార్ ఎం.భవానీశంకర్, మండల వ్యవసాయాధికారి అరుణ మంగళవారం సందర్శించారు. శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మహత్యకుగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంలో నష్టాలు, అప్పుల వల్లే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ప్రాథమిక అంచనాకు వచ్చారు. అనంతరం తహశీల్దార్ భవానీశంకర్ మాట్లాడుతూ పోస్ట్‌మార్టం నివేదిక, ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు తాము నివేదిస్తామని చెప్పారు.

# విద్యారంగంలో పెనుమార్పులు

**రూ.65వేలకోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే ఆర్కె, ఎమ్మెల్సీ మురుగుడు**

**ప్రజాశక్తి - తాడేపల్లి :** విద్యారంగంలో పెనుమార్పులు తీసుకురావడంకోసం వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు స్పష్టంచేశారు. ఇందుకోసం రూ.65వేలకోట్లు రాష్ట్రవ్యాప్తంగా ఖర్చుపెట్టడం జరిగిందని చెప్పారు. మంగళవారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయంలో నాడు-నేడు అభివృద్ధి పనులపై విద్యాశాఖ మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యద్వారానే దేశభవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని ఆకాంక్షించారు. అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పాఠశాలను అభివృద్ధిపథంలో నడిపిస్తుందని చెప్పారు. ఎంటిఎంసి పరిధిలో ఇప్పటివరకు రూ.29కోట్లు కేటాయించడం జరిగిందని, మొదటి విడతలో మంజూరైన రూ5కోట్ల పనులకుగాను రూ.4.5కోట్లు పనులు పూర్తిచేశామని వివరించారు. రివాల్వింగ్ ఫండ్‌పై పాఠశాల కమిటీలు ఉపాధ్యాయులకు పూర్తి అవగాహన కల్పించాలని ఎంఈవోలకు సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవినీతికి తావులేకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అర్బన్ హెల్త్ సెంటర్లకు అదనపు వసతులకోసం మున్సిపల్ కార్పొరేషన్ నుండి నిధులు కేటాయించి ఆదర్శంగా నిలిచామని చెప్పారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు

క్రిస్మస్‌లోపు పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకాలు ఏర్పాటుచేయాలని కోరారు. సమావేశంలో ఎంటిఎంసి కమిషనర్ యు.శారదాదేవి, తాడేపల్లి తహశీల్దార్ వాకా శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ రామప్రసన్న, డిఈ కృష్ణారెడ్డి, ఎఈలు ప్రవీణ్‌కుమార్, కిశోర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 46 మందితో కౌలురైతు సంఘం రాష్ట్ర నూతన కమిటీ

**రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు**

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, చిలకలూరిపేట**

చిలకలూరిపేటలో నిర్వహించిన కౌలు రైతు సంఘం రాష్ట్ర మహాసభ రెండో రోజు మంగళవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌలు రైతుల సంఘం నూతన అధ్యక్షులుగా వై.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎం.హరిబాబు సహా 46 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

**వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు**

పి.ప్రసాద్, వి.రమణ (శ్రీకాకుళం జిల్లా), రమణమూర్తి (పార్వతీపురం), ఎ. బాలకృష్ణ, కే. రాము, (అనకాపల్లి), ఎం.రాజశేఖర్, వి.రాజబాబు (కాకినాడ), పి రామచంద్ర రావు (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిలా), ఎం రామాంజ నేయులు, కె సుబ్బరాజు, పి నరసింహమూర్తి (పశ్చిమ గోదావరి జిల్లా), కె శివ నాగేంద్ర, పి రంగారావు, పివి. లక్ష్మణస్వామి, ఎస్. నారాయణరావు, (కృష్ణాజిల్లా), జి సీతారామిరెడ్డి, సిహెచ్ సైదులు (ఎన్టీఆర్ జిల్లా), బి. శ్రీనివాస రావు ఎం. నాగమల్లేశ్వరరావు, ములకా శివసాంబి రెడ్డి, (గుంటూరు జిల్లా), వై. రాధాకృష్ణ, కే.

రామారావు, టి హనుమంతరావు (పల్నాడు జిల్లా), ఆర్. వినోద్, టి సురేష్ (బాపట్ల జిల్లా), షేక్ మాబు, వి.బాలకోటయ్య (ప్రకాశం జిల్లా), జి లక్ష్మీపతి, టి. గోపాల్, కె గురునాథం (నెల్లూరు జిల్లా), సుధాకర్, డి సోమన్న, మార్క్ (నంద్యాల జిల్లా), కె బాల రంగయ్య (అనంతపురం), కదిరప్ప (శ్రీసత్యసాయి జిల్లా) వెంకటసుబ్బయ్య (డాక్టర్ వైఎస్ఆర్ జిల్లా), వి శ్రీనివాసరావు, ఎం హరిబాబు, ఒకరు కోఆప్షన్ (రాష్ట్ర కేంద్రం),కర్నూలు, విజయనగరం, ఏలూరు, ముగ్గురు కో ఆప్షన్, (మహిళా)ఎ లక్ష్మీ శైలజ (కృష్ణా జిల్లా), దుగ్గి మేరమ్మ (పల్నాడు జిల్లా), దాసరి విజయలక్ష్మి, (గుంటూరు), ఒకరు కోఆప్షన్ (ఎన్‌టిఆర్‌జిల్లా) సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నిర్మాణ రంగంలో కొత్త పుంతలు

**శాశ్వత నిర్మాణాలను తలదన్నేలా ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలు**

**తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు..**

**ప్రజాశక్తి-తెనాలి:**

నిర్మాణ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రజల అవసరాలు, మారుతున్న వ్యాపార దృక్పదాలకు అనుగుణంగా కొత్త దనాన్ని సంతరించుకుంటోంది.శాశ్వత నిర్మాణాలను తలదన్నే రీతిలో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలు సంచలనానికి నాంది పలుకుతున్నాయి. ఇవి అవసరమైన ప్రాంతానికి సునాయాసంగా తరలించొచ్చు కూడా. గుంటూరుకు చెందిన ఏఎం ఆఫీస్ సొల్యూషన్స్ రాజధాని ప్రాంతానికీ పరిచయం చేస్తున్న అత్యంత విలాసవంతంగా రూపుదిద్దుకుంటున్న ప్రీ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలకు చెందిన వివరాలను ఏఎం ఆఫీస్ సొల్యూషన్స్ ఛైర్మన్ షేక్ హైదర్ తెలిపారు. రాజధాని ప్రాంతం గుంటూరులో ఏఎం ఆఫీస్ సొల్యూషన్స్ కదిలే ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వ్యాపారాలకు, కార్యాలయాలకు, తాత్కాలిక, శాశ్వత నివాసాలకు అనుకూలంగా అన్ని హంగులతో కదిలే ఇళ్ళ నిర్మాణం సాగుతోంది. లారీ కంటెయినర్స్‌ను తలపించే ఉక్కు నిర్మాణాలు సకల సౌకర్యాలతో రూపు దిద్దుకుంటున్నాయి. అత్యాధునికమైన వసతులు, నాణ్యమైన సీలింగ్, ఫ్లోరింగ్, ఎలక్ట్రిఫికేషన్, ప్లంబింగ్‌తో పూర్తి సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ నిర్మాణాలు కార్యాలయాలకు, వ్యాపార కూడళ్ళకు, నివాసాలకు కూడా అనువుగా ఉండటం విశేషం. డబుల్ బెడ్‌రూమ్, సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లు కూడా రూపుదిద్దుకున్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇంటిలో బాత్‌రూమ్స్, హాలు, కిచెన్ ఉండేలా, సింగిల్ బెడ్ రూమ్ ఇంట్లో కూడా ఇవే ప్రమాణాలు అందుబాటులో ఉంటున్నాయి. శాశ్వత గృహనిర్మాణాల్లో ఏర్పాటు చేసుకున్న విదంగా ఏసిలు, కబ్‌బోర్డుల వంటివి కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.. నిర్మాణ వ్యయాన్ని పరిశీలిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేవలం రూ.6.50లక్షలు, సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లయితే రూ.3లక్షలకే అందుబాటులో ఉన్నాయి. ఇక ఆఫీసులు, తాత్కాలిక వ్యాపారాలకు అవసరమైన నిర్మాణాలు వివిధ ధరల్లో ఉన్నాయి. ఆర్డర్ తీసుకున్న కొద్ది రోజుల్లోనే ఇంటిని నిర్మించి ఇవ్వటం ఈ సంస్థ ప్రత్యేకత. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో వీటిని తయారు చేసిన అనుభవంతో రాజధాని ప్రాంతంలోనూ ఏఎం ఆఫీస్ సొల్యూషన్స్ నిర్మాణాలను చేపట్టారు. అన్నింటినీ మించి అవసరాన్ని బట్టి ఎక్కడికైనా తరలించేందుకు వీలుగా ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణాలున్నాయి.

షాపుల నిర్వహణకు అనుకూలంగా ఉన్న నిర్మాణం

ఇంటి లోపల హాల్ లుక్

వాహనంపై తరలిస్తున్న అత్యాధునిక హంగుల ఫ్యాబ్రికేటెడ్ ఇల్లు

## తక్కువ ఖర్చుతో సౌకర్యాలన్నీ

**-షేక్ హైదర్, ఛైర్మన్, ఏఎం ఆఫీస్ సొల్యూషన్స్, గుంటూరు**

ప్రిఫ్యాబ్రికేషన్ నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది. రాజధాని ప్రాంతంలో ఈ నిర్మాణాలకు ఎక్కువ గిరాకీ ఉంది. ఉదాహరణకు బిల్డర్స్ వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడుతుంటారు. అలాంటి వారికి ఈ ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణం బాగా ఉపయోగపడుతుంది. సైట్‌లో సిమెంట్ తదితర మెటీరియల్ భద్రపరిచేందుకు, కార్యాలయం నిర్వహణకు అనుకూలంగా ఉంటుంది. అలాగే రొయ్యల చెరువులు లీజుకు తీసుకున్నవారు తాత్కాలిక వసతి కోసం వీటిని ఉపయోగించవచ్చు. రోడ్ల వెంట కిరాణా, కూల్ డ్రింక్స్, డిపార్ట్‌మెంటల్ స్టోర్ వంటి తాత్కాలిక వసతికి కూడా ఇవి అనకూలం. అవసరం లేదనుకుంటే దానికి రీ సేల్ కూడా ఉంటుంది, లేదంటే ఎక్కడికి కావాలంటే అక్కడికి తరలించొచ్చు కూడా.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక 40వ డివిజన్‌లోని రత్నగిరి నగర్‌లో, భాగ్యనగర్ నుండి స్వర్ణాంధ్ర నగర్ వరకూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎన్.భావన్నారాయణ ఒక ప్రకటనలో కోరారు. రత్నగిరి నగర్‌లో, అలాగే భాగ్యనగర్ నుండి స్వర్ణాంధ్ర నగర్, జన్మభూమి నగర్‌కు వెళ్లే దారిలో చాలా రోజులుగా వీధి లైట్లు వెలగట్లేదన్నారు.స్వర్ణాంధ్ర నగర్, జన్మభూమినగర్ నగరపాలక సంస్థలో విలీనం అయినప్పటికీ వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవటం వల్ల రాత్రి వేళ పనులకు వెళ్లి వచ్చే కార్మికులు, మహిళలు ఇబ్బది పడుతున్నారన్నారు. రత్నగిరి నగర్‌లో రహదారి మరమ్మతు పనులు చేపట్టటంతో, రోడ్డు గుంతల మయంగా మారి వాహదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతాల్లో వీది దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.

అవార్డులు పొందిన విద్యార్దులతో అక్షయ విద్యలయం ప్రిన్సిపల్ వేలగా శ్రీవల్లి

## అక్షయ విద్యాలయానికి రాష్టస్థాయిలో అవార్డులు

**ప్రజాశక్తి - ప్రత్తిపాడు**

రాష్ట్రస్థాయిలో అక్షయ విద్యాలయానికి అవార్డులు పొందినట్లు అక్షయ స్కూల్ ప్రిన్సిపాల్ వేలగా శ్రీవల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం బ్రాడీపేట లోని శ్రీ మాజేటి గురవయ్య కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్ చివుకుల హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్, సిబిఎన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ హైదరాబాద్ సుగుణ సైన్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం నిర్వహించారు అవార్డుల ప్రధానోత్సవంలో 15 మందికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విజ్ఞాన్ గురు పురస్కారం అవార్డులు రాగా అందులో ప్రత్తిపాడు మండల కేంద్రంలోని అక్షయ విద్యాలయం ప్రిన్సిపల్ వెలగా శ్రీవల్లి గురు పురస్కారం అందుకున్నానని, అంతేకాకుండా 16 మందికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇన్స్పిరేషన్ అవార్డులు రాగా అందులో అక్షయ పాఠశాలకు చెందిన ఇద్దరు చిన్నారులు వెలగా తేజో తన్మయ, యిమడబత్తిని రుక్మిణి నాయుడు అవార్డులు పొందరని తెలిపారు. అక్షయ విద్యాలయం విద్యార్థులు అవార్డులు పొందడంపై పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

నివాళులర్పిస్తున్న కుమ్మర క్రాంతికుమార్ తదితరులు

## ములాయంసింగ్ యాదవ్‌కు ఘన నివాళి

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక చుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో మంగళవారం ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర రక్షణ శాఖ మంత్రి ములాయంసింగ్ యాదవ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ తదితరులు ములాయంసింగ్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ సిఫార్సుల అమలు కోసం నిరంతరం పోరాడటమే కాకుండా, అప్పటి వరకూ ఆధిపత్య కులాలకే పరిమితమైన రాజకీయాలను వెనుకబడిన కులాలకు పరిచయం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో దాసరి శివకుమార్, మల్లే ఈశ్వర్‌రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా అశోక్, కె.హనుమంతరావు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపిపి యలవర్తిపాటి జైబున్ బీ కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అధికారులు తమ శాఖల పనితీరుపై వివరించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వరమ్మ, తహసీల్దార్ కె.నగేష్, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 46 మందికి సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన 46 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మంగళవారం అందజేశారు. మండలంలోని పాటిబండ్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 46 మందికి రూ.38.13 లక్షలలు మంజూరైనట్లు చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ కింద వ్యాధుల జాబితాను ప్రభుత్వం పెంచిందని, వాటి పరిధిలోకి రాని అరుదైన వ్యాధుల బారిన పడినవారికి ఇలా సాయం చేస్తోందని అన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని తాళ్లపల్లిలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను ఎంపిడిఒ సురేష్ విజయ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతోపాటు విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం దుర్గభవాని, సర్పంచ్ వెంకట్రామయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్రామయ్య, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మంత్రు నాయక్ పాల్గొన్నారు.

# బతుకులను మాడ్చేస్తున్న గడ్డి మందు

- నిషేధం ఉన్నా గ్లైసిల్ విక్రయాలు
- పంటల్లో కేన్సర్ కారకాలు చేరతాయని హెచ్చరికలు

ప్రజాశక్తి - నరసరావుపేట

నూజెండ్ల మండలానికి చెందిన 23 ఏళ్ల వివాహిత మందు తాగి తాను ఆత్మహత్య చేసుకోవడంతో పాటు తన మూడేళ్ల కుమార్తె, 9 నెలల కుమారునికీ పోసింది.. వీరిని నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా తల్లి, కుమారుడు ఆదేరోజు మృతి చెందారు. కుమార్తె వారం పాటు మృత్యువతోప పోరాడి తనువు చాలించింది..

రొంపిచర్ల మండలం సుబ్బయ్య పాలేనికి చెందిన 23 ఏళ్ల గర్భిణి అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లగా ఆమె కడుపులోనూ అదే తరహా మందును వైద్యులు గుర్తించారు. ఆమె కూడా కొద్ది రోజులు యాతన పడి మృత్యువాత పడింది.. వీరందరి మృతికీ కారణం గడ్డి మందే.. మనస్థాపానికి గురైనవారు ఆత్మ హత్య చేసుకోవడానికి సులువైన వస్తువుగా గడ్డి మందులను ఎంచుకుంటున్నారు.

గ్లైఫోసేట్ రైతుల వాడుక భాషలో గడ్డి మందు (గ్లైసిల్) రసాయనిక మరియు పొడి మందు రూపంలో గ్లైఫోసేట్‌ను వివిధ కంపెనీలు తమ కంపెనీ పేరు వచ్చేలా తయారు చేస్తారు. పొలాల్లో పంట ఎదుగుదలకు అడ్డంకిగా ఉండే గడ్డి నివారణ కోసం ఈ మందును రైతులు వినియోగించేవారు. దీని వేస్తే గడ్డి మొత్తం మాడిపోతుంది కాబట్టి దీని పిచికారీ సమయంలో రైతులు పైరుపై పడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. మొక్కజొన్న సాగుకు ముందు ఎక్కువగా దీన్ని వాడేవారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలో దేశ వ్యాప్తంగా ఈ మందును నిషేధించారు. అయినా చాటుమాటు విక్రయాలు మాత్రం ఆగలేదనే ఆరోపణలు వస్తున్నాయి. పైగా విక్రయాల్లో వ్యాపారులు కాస్తంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇతనికి అమ్మితే ఇబ్బందేమీ రాదు.. ఎవరికీ తెలియదు.. అని నిర్ధారించుకున్నాకే అమ్ముతున్నారు.

**నిషేధానికి కారణాలు :** గ్లైఫోసేట్ మందు ప్రధానంగా ఆకుజాతి, గడ్డి జాతి మొక్కల నివారణకు వినియోగిస్తారు. మందు పిచికారీ చేశాక ఆకు గడ్డి జాతి పిచ్చి మొక్కల ఆనవాళ్లు లేకుండా ఎండిపోయి పొడిగా మారి గాలిలో కలిసిపోతాయి. నేలపై పంటలపై తీవ్ర ప్రభావం చూపించడమే కాకుండా దీని అవశేషాలు భూమిలో 6 నెలల వరకు పని చేస్తాయి. నిపుణుల పరిశోధనలలో తేలిన అంశాలు ప్రకారం ప్రధానంగా కేన్సర్ కారకాలు ఉన్నట్లు తేలింది. గ్లైఫోసేట్, కొన్ని రకాల కలుపు క్రిమి సంహారక మందులు వినియోగం వలన పంటలపై తీవ్ర ప్రతికూల ప్రభావంతోపాటు రైతుల ఆరోగ్యాలూ దెబ్బతింటున్నట్లు నిపుణుల హెచ్చరిక. ఈ నేపథ్యంలోనే గ్లైఫోసేట్‌తో పాటు పర్యావరణానికి, రైతులకు, పశు పక్షాదులకు నష్టం కలిగించే కొన్ని రసాయనిక పురుగు మందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాయి. ఈ నిషేధ జాబితాలో వాటిలో గ్లైసిల్ ఒకటి.

**నష్టాలు :** గ్లైఫోసేట్ పిచికారీ వలన భూమిలోని సూక్ష్మ ఎరువులు వానపాములు పక్షులు అంతరించి పోయే ప్రమాదంతో పాటు పంట ఉత్పత్తులపై కూడా కేన్సర్ కణాలు చేరి ఆహారం ద్వారా నేరుగా మానవ శరీరంలోకి ప్రవేశించే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయి. నిపుణుల సమాచారం మేరకు ఎంతలా ప్రభావం చూపిస్తుందంటే పత్తి సాగులో కలుపు నివారణకు గ్లైఫోసేట్ మందు వినియోగిస్తే ఆ ప్రత్తి ద్వారా తయారైన బట్టల వేసుకున్న వ్యక్తులకు కూడా కేన్సర్ సోకే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేశారు.

గతంలో ఈ తరహా మందును గ్రామాల్లో రోడ్ల వెంట, చెరువుల వెంట, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల నివారణ కోసం ఉపయోగించేవారు. ఈ మందు వేసిన ప్రదేశంలో ఐదారు నెలల వరకూ మొక్కలేమీ మొలిచేవి కావు. ఆ ప్రాతంలోని నెల కూడా విరిగి బలహీనంగా తయారయ్యేది. ఇవేమీ పట్టని వ్యాపారులు తమ లాభాలే పరమావధి, రైతుల అవసరాలను ఆసరా చేసుకుని అక్రమంగా విక్రయిస్తున్నారు.

### విక్రయిస్తే కఠిన చర్యలు

గ్లైఫోసేట్ అమ్మకాలపై ప్రభుత్వం నిషేధం అమలులో ఉంది. వ్యాపారస్తులు లాభాల కోసం, రైతులు తమ పనిని సులువు చేసుకోవడం కోసం ఆరోగ్యానికి, పర్యావరణానికి నష్టం కలిగించే నిషేధిత పురుగు మందుల వాడొద్దు. ఈ మందు వాడితే భూమిలోని సూక్ష్మ పోషకాలు నశించి పక్షి జాతి మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. ఈ మందు వినియోగించకుండా, అమ్మకుండా దుకాణాల్లో తనిఖీలు చేస్తాం. రైతులకు అవగాహన కల్పింస్తామ. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం.

**పి.మస్తానమ్మ, ఎడిఎ.**

పొలాల్లో రికార్డులను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్

## ఆందోళన వద్దు.. మీ భూ సమస్యను పరిష్కాం

### రైతుల ఫిర్యాదుపై పెట్లూరివారిపాలెంలో కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి - నరసరావుపేట

మీ భూముల సమస్యకు పరిష్కారం చూపుతాం.. ఏమీ ఆందోళన పడొద్దు.. అని మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామస్తులకు పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ భరోసాగా చెప్పారు. గ్రామంలోని అచ్చమ్మచెరువును సమీప పంట పొలాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గతంలో ఈ ప్రాంతం చెరువుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు కావడంతో స్థానిక రైతులు తమ పంట పొలాలు 22ఎ జాబితాలో పొరపాటున నమోదయ్యాయని, దీంతో తమ భూముల రిజిస్ట్రేషన్‌లు జరగడం లేదని, 25.50 ఎకరాలకు చెందిన 16 మంది రైతులు జిల్లా కలెక్టర్‌కు ఇటీవల విన్నవించారు. ఈ నేపథ్యంలో ఆ భూముల పరిశీలనకు కలెక్టర్ వచ్చారు. పరిశీలన అనంతరం రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. పూర్తి వివరాలను తీసుకొని నివేదిక తయారు చేసి కలెక్టరేట్‌కు పంపాలని ఆదేశించారు. మరోసారి సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు. ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామని, అందరికీ న్యాయం చేస్తామని స్థానికులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమణా నాయక్, సర్వేయర్ షేక్ సుభాని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైద్యులను సత్కరించి మాట్లాడుతున్న జెసి శ్యాంప్రసాద్

## అందరూ ఆరోగ్యం జీవించాలి

- టిబి నివారణకు 'నిక్షయ మిత్ర' పథకం
- ఉత్తమ సేవలందించిన వైద్యులకు జెసి సత్కారం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అందరూ ఆరోగ్యంగా జీవించాలనే ఉద్దేశంతో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ చెప్పారు. వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించిన వైద్యులను జెసి సత్కరించారు. కలెక్టరేట్‌లోని అంబేద్కర్ స్పందనన హాలులో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ శ్యామల, దుర్గారావు, రవితేజా నాయక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలతోపాటు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, వైద్యాధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి సేవలు అందించేందుకు వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. 'నిక్షయ మిత్ర' పథకం అమలులో భాగంగా టి.బి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు మందుల పంపిణీ బాధ్యతను ప్రభుత్వమే చూస్తుందని చెప్పారు. ఆరు నెలలపాటు పౌష్టికాహారమూ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుందని, జిల్లా కలెక్టర్ ఇద్దరికి, తాను మరో ఇద్దరికి ఇందుకోసం సహకరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 2 వేలకు పైగా టిబి బాధితులున్నట్లు గుర్తించామని, వారందరికీ ఉచితంగా పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కనీసం వెయ్యి మందికైనా అందించాలన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు సర్వే

- ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్న ఆశా వర్కర్లు
- వ్యాధి లక్షణాలు గుర్తించేందుకు పిహెచ్‌సి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ సూచనలు

**ప్రజాశక్తి -దుగ్గిరాల**

కుష్టు వ్యాధిని గుర్తించి దానిని నివారించేందుకు ప్రభుత్వం ఇంటింటికి సర్వే కార్యక్రమం తిరిగి పున:ప్రారంభించిందని స్థానిక పిహెచ్‌సి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి వ్యాధి లక్షణాలను గుర్తించే పనిలో ఉన్నారని తెలిపారు. వైద్య నిపుణులు రక్త పరీక్షలు నిర్వహించిన వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. ప్రస్తుతం పిహెచ్‌సి పరిధిలో తొమ్మిది మందికి మందులు అందిస్తున్నట్లు తెలిపారు. రోగాన్ని పూర్తిగా తగ్గించడానికి అవసరమైన అధునాతన మందులు అందుబాటులో ఉన్నాయని అవి ఉచితంగా రోగులకు అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి లక్షణాలు చర్మం పై స్పర్శ లేకుండా, రాగి రంగులో ఉన్న మచ్చలు, ఉబ్బెత్తుగా ఉండుట, ఆ మచ్చలు పై చెమట పట్టకుండా ఉండుట, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకుండా ఉండడం, కాళ్ళకి చెప్పులు జారిపోవడం, కను రెప్పలు మూతపడకపోవడం మొదలైన లక్షణాలుతో ఉన్న వారిని గుర్తించి వారికి పూర్తిగా నయం అవడానికి ఉచిత మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంటాయని సూచించారు. సర్వే లక్ష్యం ముందస్తు గుర్తించడం రోగ నిర్ధారణ రోగ నిర్మూలన అని డాక్టర్ తెలిపారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే సమీపంలోని పీహెచ్సీకి సంప్రదించాలని ఆయన అన్నారు. ముందుగా గుర్తించి వైద్య సహాయం అందించినట్లయితే శాశ్వత అంగవైకల్యం కలగకుండా నివారించవచ్చును అన్నారు. అదేవిధంగా సమాజంలో ఇతరులకు శోకకుండా నిర్మూలించవచ్చని తెలిపారు. వయస్సుతో తేడా లేకుండా అన్ని వయసులో వారికి ఈ వ్యాధి సంక్రమిస్తుందని అందువల్ల తల్లులు పిల్లల శరీరంపై ఎటువంటి మచ్చలు ఉన్న వెంటనే పిహెచ్‌సికి గాని , ఆశా వర్కర్లకు గాని తెలపాలన్నారు.

**మంగళగిరి రూరల్:** జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో మంగళవారం కుష్టు వ్యాది పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 15 నుండి డిసెంబర్ 5 వరకు ఆశా కార్యకర్తలు, వాలంటీర్ ప్రతీ ఇంటికి వెళ్లి కుష్టు వ్యాధి లక్షణాలు గురించి తెలియజేయడం, వ్యాధి గ్రస్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. చర్మం పై స్పర్శ లేకుండా, రాగి రంగులో ఉన్న మచ్చలు, ఉబ్బెత్తుగా ఉండుట, ఆ మచ్చలు పై చెమట పట్టకుండా ఉండుట, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకుండా ఉండడం, కాళ్ళకి చెప్పులు జారిపోవడం, కను రెప్పలు మూతపడకపోవడం మొదలైన లక్షణాలుగా గుర్తించాలి. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య సూపర్ వైసర్ టి. రాణి పర్యవేక్షించారు. జయరాజు తదితరుల పాల్గొన్నారు.

మంగళగిరిలో సర్వే చేస్తున్న ఆశావర్కర్లు, వాలంటీర్లు

దుగ్గిరాలలో వివరాలు తెలుపుతున్న డాక్టర్ రెహమాన్, సర్వే చేస్తున్న ఆశా వర్కర్

తనికీలు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

## ప్లాస్టిక్ రహిత పట్టణానికి సహకరించాలి

**ప్రజాశక్తి-తెనాలి**

ప్లాస్టిక్ రహిత పట్టణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, కమిషనర్ ఎం.జస్వంతరావు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు మంగళవారం పట్టణంలోని పలు వ్యాపార కూడళ్ళలో తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా గంగానమ్మపేట హోల్ సేల్ దుకాణాల్లో తనిఖీలు కొనసాగాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదుచేసి, అపరాధ రుసుం వసూలు చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ కె.హెచ్ నిర్మల, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, మెప్మా సిఎంఎంవి మాధవరావు, వార్డు శానిటరి సెక్రటరీలు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాన్ని నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

## వరిలో పంట కోత ప్రయోగం

**ప్రజాశక్తి-కొల్లిపర**

మండలంలోని దావులూరు గ్రామంలో మంగళవారం పంట కోత ప్రయోగాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ 5-5 మీటర్ విస్తీర్ణంలో పంట కోసి నూర్పిడి చేయగా 14.8 కేజీల దిగుబడి వచ్చిందన్నారు దీని ప్రకారం ఎకరాకు 32 బస్తాలు. (24 క్వింటాళ్లు) దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసు బాబు ఏఎస్ఓ రైతు వింత మాధవరెడ్డి ప్రశాంత్ , కోటేశ్వరరావు రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ బంగారు బాబు, ఆర్‌బికెవి ఏఏ, రైతులు పాల్గొన్నారు.

## సమానత్వం తల్లిదండ్రుల నుంచి ప్రారంభం కావాలి

**ప్రజాశక్తి-తెనాలి**

సమాజంలో ఆడ, మగ ఇరువురూ సమానమేన్న భావన తొలుత తల్లిదండ్రుల నుంచే ప్రారంభం కావాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం సీనియర్ ఆచార్యులు డాక్టర్ టిడి విమల అన్నారు. స్థానిక జెఎంజె మహిళా కాళాశాల్లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'జండర్ ఈక్వాలిటీ' అంశంపై నిర్వహించిన ఒక్కరోజు సెమినార్‌లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినులు పలువురు సెమినార్‌లో పాల్గొని, వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ విమల సమాధానమిచ్చారు. స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సెమినార్‌లో కళాశాల కరస్పాండెంట్ థెరీసమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ షైని, వైస్‌ప్రిన్సిపాల్ శారద, ఆర్ట్స్ డీన్ జి.సుధాకరయ్య, తెలుగు విభాగాధిపతి డాక్టర్ మేరి కుమారి, డాక్టర్ దాసరి విజయలక్ష్మి, హోమ్ సైన్స్ విభాగాదిపతి ఆర్.హేమలత, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి డాక్టర్ అరుణకుమారి పాల్గొన్నారు.

సెమినార్‌లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

కళాకారుడు రామారావును సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

## సీనియర్ కళాకారుడు రామారావుకు సత్కారం

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎన్టీఆర్ నటించిన తెనాలి రామకృష్ణ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ చిత్రాన్ని తిలకించేందుకు పట్టణ పరిసర ప్రాంతాల నుంచి ఎన్టీఆర్ అభిమానులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం కళాకారుల సత్కారాల్లో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ కళాకారుడు పసుపులేటి రామారావును ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించారు కార్యక్రమంలో దివి సత్యనారాయణ, డి.శ్యామ్, జి.అంజి, బి.రాము, పి.నాగరాజు, ఎన్.గోపి, అయినాల మల్లేశ్వరరావు, ఎం.రాఘవరావు, పి.పోతురాజు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఘంటసాల చైతన్యవేదిక సభ్యులు

## ఘంటసాల శత జయంతుత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి -పెదనందిపాడు రూరల్**

ఘంటసాల శత జయంతి ఉత్సవాల పోస్టర్‌ను అఖిల భారత ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీ ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ప్రవాసాంధ్రులు విదేశాలలో ఘంటసాల శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలుగు సినీ నేపథ్య గాయకులుగా ఘంటసాల 1944 నుండి 1974 వరకు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, భాషల్లో పదివేలకు పైగా పాటలు పాడి సంగీత ప్రపంచానికి మహారాజుగా నిలిచారని కొనియాడారు. వేడుకలలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఘంటసాల చైతన్య వేదిక పెదనందిపాడు కన్వీనర్ జూపూడి కోటేశ్వరరావు, ఎస్‌టియు నాయకుడు గేరా మోహన్ రావు, జి.రమేష్, ఎ.విజేందర్ రావు, టి. సలోమాన్, షేక్ అల్లాబక్ష, జి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు

### మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

ఏపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో డ్రిప్పు, స్పింక్లయర్స్ సబ్సిడీ మీద రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారిని బి.సుధారాణి మంగళవారం పత్రికా సమావేశంలో తెలిపారు. 1-5 ఎకరాల లోపు రైతులకు 55% సబ్సిడీతో 30 పైపులు, 5 స్పింక్లయ్యర్లు ఇస్తారని, 5ఎకరాలు పైన రైతులకు 45% సబ్సిడీతో 30 పైపులు, 5 స్పింక్లయ్యర్లు ఇస్తారని తెలిపారు, కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లోని విఏఏ, విహెచ్ఏలను ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్కు, ల్యాండ్ పాసుబుక్, ఎఫ్ఎంబి, జిరాక్స్‌ను తీసుకొని వెళ్లి కలవాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో 25% సబ్సిడీతో శనగ విత్తనాలను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 250 క్వింటాళ్ళు రైతులకు అందజేశామని తెలిపారు. మొక్కజొన్న విత్తనాలు కావల్సిన రైతులు, రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించి తీసుకోవాలని కోరారు. రబీ పంటలకు అవసరమైన ఎరువులను రైతు భరోసా కేంద్రాల్లో సమృద్ధిగా అందుబాటులో ఉంచామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని పంటలకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు.

ఎంఎస్ఎస్ విగ్రహం వద్ద నివాళుర్పిస్తున్న నాయకులు

## ఎంఎస్ఎస్ కోటేశ్వరరావుకు నివాళి

**ప్రజాశక్తి- మంగళగిరి**

మాజీ మంత్రి డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు 21వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెస్ ఎస్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గం అబివృద్ధి చేయడంలో ఎంఎస్-ఎస్ కోటేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, టి జానకి దేవి, తోట పార్థసారథి, దామర్ల రాజు, సిపిఎం నాయకులు జెవి రాఘవులు, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

### ఏపి పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్

**ప్రజాశక్తి-తెనాలి**

రాష్రం ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఫలితంగా రాష్ట్రం అథోగతి పాలౌతోందని ఏపి పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ అన్నారు. గుంటూరులో ఓ సమావేశానికి హాజరయ్యేందుకు వెళుతూ తెనాలి రైల్వే స్టేషన్‌లో కొద్ది సేపు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టీడిపి వ్యక్తిగత దూషణలకే పరిమితమౌతున్నాయన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. ప్రత్యేక హోదాపై ఏ ఒక్కరూ కేంద్రాన్ని ప్రశ్నించటంలేదన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో కూడా పాదయాత్ర ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ అవసరమన్నారు. వైసిపి అథోగతి పాలన నుంచి విడిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్‌దేనన్నారు. ఆయనను కలిసిన వారిలో నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు, దారా రామకృష్ణ, ఆర్ యలమంద తదితరులు పాల్గొన్నారు.

తెనాలి రైల్వే స్టేషన్‌లో మాట్లాడుతున్న శైలజానాథ్

## రైఫిల్ షూటింగ్‌లో రాష్ట్రానికి పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు

ద నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 22 వరకు కేరళలోని త్రివేంద్రంలో జరిగిన 31వ ఆలిండియా ఫ్రీ-నేషనల్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఎపికి చెందిన యన్.ముఖేష్ అత్యుత్తమ ప్రతిభ చూపాడు. ఎపి జట్టుకు చెందిన ముఖేష్ 25 మీటర్ల పిస్టల్ విభాగంలో అద్భుత ప్రతిభ చూపి, రజతం, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. అలాగే కర్రి నాగ భువన 10 మీటర్ల పిస్టల్ విభాగంలో రెండు కాంస్యపతకాలు సాధించింది. వీరు ఇరువురు వచ్చేనెలా 20వ తేదీ నుండి భోపాల్‌లో జరిగే నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. కె.యల్. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న వీరు ఇద్దరు గుంటూరులోని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ నందు సాధన చేస్తున్నారు. వీరు పతకాలు సాధించటంపై రాప్ సెక్రెటరీ రాజ్ కుమార్, అకాడమీస్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు, తల్లిదండ్రులు అభినందించారు.

పతకాలు సాధించిన కెఎల్‌యూనివర్శిటీ విద్యార్థులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

## మహిళా సాధికారతతో ముందడుగు

**శారదానికేతనం శత వసంత ఉత్సవాల్లో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వరాజ్య సంగ్రామ సమయంలోనే స్త్రీ విద్యా వ్యాప్తి ఆవశ్యకతను గుర్తించిన స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నవ లక్ష్మీనారాయణ దంపతులు చరితార్థులని శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి కీర్తించారు. అటువంటి మహనీయుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మహిళలకు విద్యావకాశాలు మెరుగుపరచడమే కాకుండా వారికి అన్ని రంగాలలో పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. తద్వారా మహిళా సాధికారత సాధన దిశగా సీఎం ముందడుగు వేసినట్లు ఆయన వెల్లడించారు. బ్రాడీపేటలోని శారదానికేతనం శత వసంత వేడుకలలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో హాజరైన పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థినులను ఉద్దేశించి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. రెండు కాళ్ళు లేకపోయినా కూడా పట్టుదలతో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన అరుణిమా సిన్హా ఉదంతాన్ని విద్యార్థినులకు వివరించి చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు కన్న కలలను సాకారం చేసుకునే విధంగా సంకల్పంతో ముందుకు సాగాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. బ్రాడీపేట కార్పొరేటర్ ఈచంపాటి ఆచారి, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

## హిందూ కాలేజీలో ఫార్మసీ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 61వజాతీయ ఫార్మసీ వారోత్సవ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఫార్మసుటికల్ రెగ్యులేటరీ అఫైర్స్ తరపున భారతదేశం ప్రపంచ దేశాలకు ఔషధశాల అనే నినాదానికి గల కారణాలను విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియచేశారు. హుమానిటీస్ డిపార్టుమెంటు విద్యార్థులకు ఆంగ్ల భాషపై ఉన్న పట్టును తెలుసుకోవటానికి వర్డ్‌వెబ్, వర్డ్ సెర్చ్ అనే అంశం పై పోటీలు నిర్వహించారు. బయో టెక్నాలజీ శాఖ వారు విద్యార్థుల జ్ఞాపక శక్తి ని పరీక్షించటానికి మెమరీగేమ్ నిర్వహించారు. ఫార్మాస్యూటికల్ ఎనాలిసిస్ డిపార్టుమెంటు వారు థీమ్ ఇన్ ఆర్ట్ అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి కుమార్, ఫార్మా.డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ కె.విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీట్ వ్యవస్థను పటిష్టం చేయండి

## నల్లపాడు పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌ను గుంటూరు జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హఫీజ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నల్లపాడు స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా, పెండింగ్ లో ఉన్న కేసులపై దృష్టి సారించాలని, బీట్ వ్యవస్థను పటిష్టం చెయ్యాలని, రౌడీ షీటర్లు, మరియు పాత నేరస్థుల కదలికల పై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో వున్న ఫిర్యాదు దారులులతో స్వయంగా మాట్లాడి వారి సమస్య అడిగి తెలుసుకుని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని స్థానిక సిఐ శ్రీనివాసరావును ఆదేశించారు. లోన్ యాప్‌ల మోసాల గురించి నిత్యం ప్రజలకు వివరిస్తూ, లోన్ యాప్ బాదితులను గుర్తించి వారికి తగిన భరోసా కల్పించి, వారి వివరాలను అధికారులకు తెలియజేయాలన్నారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వార్డు సచివాలయ మహిళా పోలీసులు, వార్డుకు కేటాయించిన కానిస్టేబుల్‌లు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ వార్డు పరిధిలోని సస్పెక్ట్, రౌడీషీటర్లు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై అనునిత్యం నిఘా ఉంచాలని, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల జీవన విధానం, ఎవరిని కలుస్తున్నారు, వారు ఎటువంటి వ్యక్తులు, వారు మరల ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా ఆటువంటి ముందస్తు సమాచారం

సేకరించి తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అధికారికి తెలియజేయాలన్నారు. ముఖ్యమైన ప్రదేశాలలో, రహదారులపై తప్పని సరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, వాటిని నివారించ డానికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సమస్యల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులతో సమీక్షించారు. విచారణ దశలో ఉన్న కేసుల విచారణ ఏవిధంగా జరుగుతుంది? కేసుల పురోగతికి తీసుకోవలసిన చర్యల గురించి విచారణ అధికారికి పలుసూచనలు, మెళకువలు తెలియజేశారు. పెండింగ్ ట్రయిల్ కేసుల ఫైల్స్ కూడా పరిశీలించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ పరిదిలో, స్టేషన్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ సమస్యల పై సమీక్షించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సిఐ శ్రీనివాసరావు ను ఆదేశించారు. స్పెషల్ బ్రాంచ్ సి ఐ నరసింహ రావు పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి

**జెడ్పీటిసి తుమ్మల సుబ్బారావు**

**రూ.8.89 కోట్లతో బడ్జెట్ అంచనాలు ఆమోదం**

ప్రజాశక్తి-గుంటూరు : గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిసిటిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పిటిసి తుమ్మల సుబ్బారావు అన్నారు. మంగళవారం ఎంపిపి పులగం దివ్య అధ్యక్షతన గుంటూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమాశంలో తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాలకు విడుదల అవుతున్న నిధులను సక్రమంగా వినియోగించుకొని, గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చేసిన పనులకు నిధులు రావట్లేదనేది అపోహ మాత్రమే అన్నారు. ఎప్పకటికప్పుడు నిధులు విడుదల అవుతున్నాయన్నారు. ప్రభుత్వానికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రెండు కళ్లని, కావున ప్రజలకు ఆయా పథకాల ఫలాలు అందించటానికి ఉద్యోగులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పంటలు చేతికొచ్చే సమయంలో తెగుళ్ల సోకుండా వ్యవసాయ సిబ్బంది నిరంతరం రైతులను అప్రమత్తం చేస్తూ వారికి లాభాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న తుమ్మల సుబ్బారావు

సమావేశంలో తొలుత ఎంపిపి ప్రవేశపెట్టిన మండల ప్రజా పరిషత్ బడ్జెట్‌ను సమావేశంలో ఆమోదించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.7,78,25000లు అంచనా కాగా తాజా సమావేశంలో సవరించిన అంచనాలు రూ.8,39,28500లు ఆమోదించారు. అదే విధంగా 2023-24 ఆర్థిక సంవత్స రానికి రూ.8,89,19000లతో బడ్జెట్ అంచనాలు రూపొందిం చారు. సమావేశంలో ఎంపిడిఒ శోభారాణి, ఇఒఆర్‌డి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, పంచాయితీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## ఆర్‌విఆర్ అండ్ జెసిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : విద్యార్థులు ఆధ్యాత్మిక అవగాహనతోపాటు, దేశ సంస్కృతి సాంప్రదాయ విలువలను పెంపొందించుకోవాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా మంగళవారం స్థానిక చౌడవరంలోని కళాశాలలో లేడీ అడ్వైజరీ, ఇంటర్నేషనల్ కంప్లైంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు సాంప్రదాయ పద్ధతిలో వస్త్రాలు ధరించి, వివిధ రకాల పూల ముగ్గులను అలంకరించి, కార్తీక దీప జ్యోతులు వెలిగించారు. ఈ సందర్భంగా ముగ్గులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. కాలేజి సెక్రటెరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమాన్ని లేడీ అడ్వైజరీ కమిటీ కన్వీనర్ డాక్టర్ జి.సుధావాణి పర్యవేక్షించారు.

ఆర్‌విఆర్ అండ్ జెసి విద్యార్థినులతో కళాశాల యాజమాన్యం

## కిట్స్‌లో ఓటు హక్కుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో మంగళవారం ఓటు హక్కు నమోదుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో డిప్యూటీ కలెక్టర్ ఎ.శాంతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. 2023 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తి అయిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఓటు నమోదుపై ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై చైతన్యం తీసుకురావాలన్నారు. అందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ కె.హరిబాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.చంద్రారెడ్డి, ప్రొఫెసర్ ఎన్.అరవింద్ పాల్గొన్నారు.